# ★ చిరంజీవి ★

మంచంలో పడుకొని యింటకప్పు వంక చూస్తూన్న చిరంజీవి ఒక్కసారి పెద్దగా మూలిగాడు

చిరంజీవి మంచం పక్కనే బల్లమీద - మందు సీసా, గ్లాసు ఒకటి, రెండు బత్తాయిపళ్ళు, ఆచారుగారు రిచ్చిపోయిన సీతాంశురసం కణికె వున్నాయి

చిరంజీవి బాధతో వళ్ళు మూలిగాడు వాళ్ళమ్మ వచ్చి గ్లాసులో కషాయం పోసి, అందులో నాలుగు సీతాంశురసం కణికె అరగదీసి పోసి, అంతా కలిపి "ఇంద, నా బుజ్జినాన్నా! ఈ మందు తాగితేనా నీ జ్వరం పారిపోతుంది జ్వరం పోగానే అన్నం పెడతమన్నారుగా ఆచార్లుగారు" అని ఆమె చిరంజీవి నోట్లు పోసింది

"చేదు మందులు" అని విసుక్కొన్నాడు మంచంలో కదలలేని చిరంజీవి

"నా బుజ్జి తండ్రివి గాదూ, చేదు మందు కేగా జ్వరాలు లొంగేది, ఇంకొక్క నాలుగు రోజులు, బత్తాయికాయ వలిచి పెడతానుగా చూచ్చుదూ—"

చిరంజీవి రెండు నెలలు మందులు తాగాడు. ఒకరోజున ఆచార్లుగారు నవ్వి - "యిక పథ్యం కొంచెం నాలికకు రుచిగా తినొచ్చు" అని వాళ్ళమ్మతో అన్నారు ఈ మాటు చిరంజీవి మూలగలేదు ఇంటకప్పు వంక చూడలేదు

*     *     *

ఆ సంవత్సరం నిండా చిరంజీవి చదువు పాడైపోయింది ముందటి వాళ్ళ నాన్న చచ్చిపోయినాక వాళ్ళమ్మ ఏ గొడ్డు బాధ పడ్డాడు ఆ తర్వాత జ్వరం వచ్చింది ఇప్పుడు చదువుకూడా పోయింది

చిరంజీవి మంచంలో వుండగా, మొదట్లో అయితే అతని స్నేహితులు వచ్చి చూసివెళ్ళారు పదిపదిహేను రోజులు పోయిందర్వాత, అసలు రావటమే మానేశారు. జ్వరం మంచంలో పడుకొని, పేరంటాలు గారి బయల్లో ఆటలాడుతున్న శ్రీహరి, సత్యం వాళ్ళ గొంతుల్ని చిరంజీవి చక్కగా గుర్తుపట్టేవాడు కాని శ్రీహరిగాని, సత్యంగాని, వాళ్ళ చెల్లెలు కామేశ్వరిగాని తన దగ్గరకువచ్చి ఒకటి మాదిరిగా నవ్వించనే లేదు ఈ రోగిష్టివాడి సంగతి వాళ్ళకు పట్టలేదు.

పథ్యం పెట్టినరోజున - "నాకు ఆవకాయకావాలి" అన్నాడు చిరంజీవి.

## ముసిపల్లె రాజు

"హారి పిచ్చినాన్నా! యింకేమన్నా వుంది ఆవకాయి మంచివాళ్ళకే పడదు ఇప్పుడు తింటే కాళ్ళూ చేతులు పట్టుకు పోతాయి" అని అమ్మ అన్నది

పథ్యం మెతుకులు తిన్న తర్వాత, చాల రోజులకుగా నిద్ర వచ్చింది చిరంజీవికి.

వాళ్ళమ్మ నిద్రపోవద్దన్నది నిద్రలో కే అన్నరసం తలకెక్కి జ్వరం తిరగబెడుతుం దని ఆచార్లుగారు చెప్పారన్నది.

"అయితే నాకు పుస్తకం యియ్యి. చదువుకుంటా"

వాళ్ళమ్మ కథల పుస్తకం యిచ్చింది. చిరంజీవి సాయంత్రందాకా చదువుకుంటూ వున్నాడు. పథ్యం తిన్నాడన్నమాటేగానీ చిరంజీవి కాళ్ళు బెండుపుల్లల్లా వున్నాయి పెద్దగా నడవలేడు ఎక్కువ సేపు లేవలేడు మంచంమీదే పుస్తకాలు చదవటమంటేనే చిరంజీవికి బాగుండేది వాళ్ళమ్మ పంతులుగారింటికెళ్ళి చాలా పుస్తకాలు తెచ్చింది అందులో కొన్ని బొమ్మల పుస్తకాలు చిరంజీవి పుస్తకం ఎంచుకొంటు [illegible]





కేశవర్ధని ఆ 14, షాంపూ ఆ 14 అందరు డీలర్లవద్ద లభిస్తాయి
శౌత్ ఇండియా కెమికల్స్. క్రాస్‌కట్ రోడ్ కోయంబుత్తూరుకు వ్రాయండి.

